# వెన్నెల

— సర్వజిత్




**ఆ రోజు ....**

**వెన్నెట్లో గులాబి మొక్కల కుండీల ప్రక్కన కుర్చీ వేసుకుని కూర్చున్నది వసంత.**

ముందు కాస్సేపేదైనా నవల చదువుదామనుకున్నది. రేడియో వింటూ మంచం మీద పడుక్కుందామనీ అనుకున్నది. తీరా ముందున్న వరండాలోకొచ్చి బాల్కనీలోకి చూస్తే పుచ్చపువ్వుల్లా వెన్నెల మెరిసిపోతున్నది. ఎదురుగా కొండ. కొండ అంచున వెండిముద్దలా పౌర్ణమి చంద్రుడు.

అలా వెన్నెలని చూశాక కాస్సేపు వెన్నెట్లో కూర్చోవాలనిపించిందామెకి.

అప్పుడప్పుడు వీచే గాలి తెరకి కదిలే కొబ్బరాకులు. ఆ వెనుక చంద్రుడు.

తను ఈ వూరొచ్చి మూణ్నెల్లు గడిచాయి కానీ. ప్రక్కవాటా సావిత్రమ్మగారూ, క్రింద రెండు వాటాల్లో ఒకవాటా అరవావిడ, మరోవాటా ముస్లింలు తప్ప ఆ వీధిలో మరెవరూ తనకి పరిచయం కాకపోవడం వసంతకి చికాగ్గా అనిపించింది. ఈ విషయంలో ఆమెను వాళ్ళమ్మ తరచు తిడుతుంటుంది కూడా.

ఈ కాలం పిల్లల్లాగా తనెప్పుడూ చలాకీగా వుండదనీ, పుస్తకాలూ రేడియో తప్ప వీధి ముఖం చూడదనీ ... "అయినా ఇప్పట్నుంచీ ముభావం, పెద్దరికపు లక్షణాలూ వచ్చేస్తే ఎలానే" అంటూ వుంటుందావిడ. బజారు పనులు, ఆఖరికి వసంతకి కావల్సిన సామాన్లు కూడా ఆవిడే సమకూరుస్తుంటుంది.

ఇంత ముహమాటీ, బుద్ధదేవతా అయిన తన కూతురు నల్గురిలోకి వెళ్ళి ఉద్యోగం ఎలా చెయ్యగల్గుతోందో అన్నది కూడా ఆవిడ తరచు ఆలోచిస్తుంటుంది. అంత మాత్రం చేత వసంత తెలివితక్కువ పిల్లేం కాదు. ఫస్టుక్లాసులో డిగ్రీ పాసయ్యింది. ఇంటర్వ్యూలో వాళ్ళని అదరగొట్టేసి, రికమండేషన్ లేకుండా వుద్యోగం సంపాదించుకున్నది.

నిజానికి వసంత పేరుకు తగ్గట్టు వసంతంలానే వుంటుంది.

పెద్దజడ, విశాలమైన నేత్రాలు, ఎర్రటి నాజూకైన శరీరం, గుండ్రమూ కోలా కాని అందమైన ముఖం ... ఇలా నవలా నాయికలా ముచ్చటగా వుంటుంది. అయితేనేం తన కూతురు విప్పుడూ సీరియస్‌గా వుంటుందని వాళ్ళమ్మ ఆందోళన చెందుతుంటుంది.

కానీ వసంత చలాకీతనం హద్దు మీరనిది. సింపుల్‌గా వుంటుంది. పెద్ద ఎవరితోటీ పరిచయాలు పెట్టుకోదు.

వసంత అలా వెన్నెట్లో రేడియో పెట్టుకొని వింటూ ప్రశాంతగా కూర్చున్నందుకు లోపల గడపనానుకొని కూర్చుని భగవద్గీత చదువుకుంటున్న వాళమ్మకి నవ్వొచ్చింది. ఆతర్వాత కించిత్ బాధా కల్గింది. ఉద్యోగం మాన్పించేసి పెళ్ళిచేసి కాపురానికి పంపిస్తే కూతురిలో ఏమైనా మార్పొస్తుందేమోననుకున్నదావిడ. కానీ వసంత ఆవిడ మాట పడనివ్వలేదు. ఆలోచించగా వసంత కోరికా ఒకందుకు మంచిగా తోచింది. ఆఫీసు వగైరా వాతావరణంలోనైనా వసంతలో ఈ మితభాషిత్వం కరిగిపోతుందనుకున్నదావిడ. అలా వుద్యోగంలో చేరిన సంవత్సరానికి ఈ వూరు బదిలీ అవడం, ఈ వూరొచ్చి సుమారు మూడేళ్ళు గడచిపోవడం, అవిడైతే ఆ చుట్టుప్రక్కల వాళ్ళని పరిచయం చేసుకోగల్గింది గానీ వసంతలో మార్పు లేదు.

అసలు తనెందుకిలా ముభావంగా, ఏకాంతంగా వుండిపోతూన్నది ?.... ఈ ప్రశ్న వసంత చాలా సార్లు వేసుకొని జవాబుగా నవ్వుకున్నది.

ఆరోజు కూడా అలా వెన్నెట్లో కూర్చున్న రెండు క్షణాలకి అదే ప్రశ్నవేసుకున్నది.

తన ప్రవర్తన మీద తనకేమీ ఆశ్చర్యం కానీ అనాలోచితం కానీ అనిపించలేదు. ఆ మాటకొస్తే ఆఫీసులో తను అందరితోటి మాట్లాడుతుంది. తరచు వాళ్ళు వేసే జోకులకి నవ్వుతుంది. ఆఫీసులో నౌఖరు తనదగ్గర తను ఇంటి పరిస్థితులు చెప్పుకుంటుంటారు. తను వాళ్ళకి అర్ధా, రూపాయి సాయం చేస్తుంటుంది.

హెడ్ వెంకట్రావు ఏభై యేళ్ళవాడు. ఆరుగురు సంతానానికి తండ్రి. ఆయనా అప్పుడప్పుడు తన బాధలు గాధలు చెప్పుకుంటుంటాడు.

'మిస్ వసంతా' అంటూ పలకరించే జల్సాపురుషుడు రవికుమార్ తనతో వీలు చిక్కినప్పుడల్లా సినిమా కబుర్లు చెబుతుంటాడు. అలాగే సారధి రాజకీయాల గురించి, శ్రీనివాసరావు ఆఫీసులు, డి. ఏ. లు, ఇంక్రిమెంట్లు గురించి అనర్గళంగా చెబుతుంటారు. వాళ్ళిద్దరూ తనతో అంత ఫ్రీగా మాట్లాడేస్తుంటారు. అంటే తను వాళ్ళందరితో ఫ్రీగా వుంటూన్నందుకే గదా! పోతే ఆఫీసులో భానుమూర్తి మాత్రం అందరి తోటీ లొడ లొడా వాగే మనిషి కాదు. ఖచ్చితంగా ఆఫీసు టైముకొచ్చి సిన్సియర్‌గా పని చేసే మనిషి. నిజానికి అందరూ తనని చూసి ఫోజులు కొడుతూ, సిల్లీ పనులు చేస్తుంటే అతను మాత్రం మౌనంగా తన పని చేసుకుంటూంటాడు. బహుశా అతనిలోనూ తన ముభావం, మితభాషిత్వం వున్నాయేమో!

ఆ వూహకి నవ్వుకున్నది వసంత.

ఓసారి బజార్లో పుస్తకాల షాపులో కనిపించాడు భానుమూర్తి. సింపిల్‌గా చిరునవ్వు నవ్వాడు. 'హలో' అన్నాడు అంతే. తర్వాత కృష్ణశాస్త్రి గేయాల పుస్తకం కొనుక్కొని వెళ్ళిపోయాడు. ఆ కవిత్వం అంటే అతనికి ఇష్టం అని వివరంగా చెప్పనక్కర్లేకుండానే అర్ధమయ్యింది వసంతకి.

భానుమూర్తి సింపుల్‌గా వున్నా మోడరన్‌గానే వుంటాడు. తూచితూచి మాట్లాడతాడు. ఆ నవ్వు అతని ముఖం మీద విప్పుడూ వుంటుంది. అది అతనికున్న సహజాలంకారం.


మరోసారి భానుమూర్తి సినిమా హాల్లో కనిపించాడు వసంతకి. 'హలో' అంటూ అదే చిరునవ్వుతో పలుకరించాడు.

"ఒక్కరే వచ్చారా? మీ శ్రీమతిగార్ని కూడా తీసుకొచ్చారా?" అడిగింది వసంత.

"ఊహూ. ఒక్కణ్ణే వచ్చాను." అన్నాడు భానుమూర్తి. తర్వాత వివరి సీట్లలోకి వాళ్ళు వెళ్ళిపోయారు.

ఈ సంఘటన జరిగిన నాలుగైదు రోజులకి కాబోలు అటెండరు గోవింద రాజులు ఏదో మాటల్లో చెబితే తెలిసిందామెకి, భానుమూర్తికి అసలు పెళ్ళే కాలేదని. ఆమె చాలా ఆశ్చర్యపడింది. 'అతనికి ముప్పై యేళ్ళు పైనే వుంటాయి. అతనికెన్నేళ్ళుంటే తనకేవిటి కానీ సినిమా హాల్లో ఒక్కణ్ణే వచ్చానని చెప్పకపోతే పెళ్ళికాలేదని చెబితే ఏంపోయింది' అనుకుని విసుక్కున్నదివసంత. ఆ మాటఅతని ముఖం మీదనే అడిగేసెయ్యాలన్నంత కోపంగా సీట్లోంచి లేచి భానుమూర్తి దగ్గరకెళ్ళింది. 'ఏం' అన్నట్లు వసంతకేసి చూసాడు భానుమూర్తి. "మీకు పెళ్ళికాకపోతే కాలేదని చెప్పొచ్చుగా! ఒక్కణ్ణే వచ్చానని చెప్పి నను


ఆస్ప్రో రెట్టింపు వేగంతో బాధ నివారిస్తుంది.
నిజం! రెట్టింపు వేగంగా!




ఎందుకంటే ఆస్ప్రో ఒక్కటే మైక్రోఫైన్డ్ చేయబడింది.
Sista's-NIA-306A/77 Tel

పూల్ని చేసారెందుకు.'' అనడిగింది.

క్షణం ఏమీ మాట్లాడ లేదు భానుమూర్తి. అదే చిరునవ్వుతో ఆమె ముఖంలోకి చూసాడు.

''మీ ప్రశ్నకి సమాధానం చెప్పాలంటే ఇక్కడ ఆఫీసులో బావుండదు సాయంత్రం ఆఫీసయ్యాక ఓ పావుగంట నా కోసం వినియోగించండి. చెబుతాను.'' అన్నాడు నెమ్మదిగా. వసంత తన సీట్లో కొచ్చేసింది. మరు క్షణం ఆమె చాలా ఊహించింది ...

'అతనేమైనా ప్రేమకథ చెబుతాడేమో! భగ్నప్రేమికుడేమో! ఏమైనా త్యాగం చేసాడేమో...' ఇలా ఏమో ఏమోలు ఆమె చాలా ఊహించింది.

సాయంత్రం ఆఫీసయ్యాక అతనితో రెండు ఫర్లాంగులు నడిచింది.

''ఈ హోటల్లో కాఫీ చాలాబావుంటుంది. మీ అభ్యంతరం లేకపోతే ఇక్కడ కాఫీ తీసుకుందాం.'' అన్నాడు భానుమూర్తి ఓ హోటల్ ముందు.

# వెన్నెల

''ఓకే...'' అన్నది వసంత.


కాఫీ తీసుకుని హోటల్ బయటకొచ్చి కనుపించే పార్కులోకి దారి తీసాడు భానుమూర్తి. అలా అతనితో వెళ్ళడానికి వసంత కొంతసేపు సంకోచించింది. బిడియపడింది ఇలా ఒక మగడి వెంట హోటల్‌కి, పార్కుకీ వెళ్ళటం ఇదే మొదటిసారి ఆమెకి.

అతన్ననుసరించి, అతనికెదురుగా లాన్‌లో కూర్చున్నాక అతని ముఖంలోకి ఓసారి చూచి తర్వాత గాలికి ఊగుతున్న అశోక వృక్షాల వైపు దృష్టి పోనిచ్చింది వసంత.

''చూడండి. మిమ్మల్ని ఫూల్ చేద్దామన్న ఆలోచనా, అవసరం నాకు లేవు. ఆఫ్‌కోర్స్...నాకు పెళ్ళికాలేదని చెప్పొచ్చు'' అని ఆమెకేసి చూచాడు. సంధ్యకాంతిలో ఆమె ముఖం అందంగా మెరుస్తున్నది. బొమ్మ ముడిచిన ఆమె నుదురు, గాలికి ఎగిరి ముఖంమీద పడుతున్న ముంగురులు. క్షణం పాటు ఆమెను అలా చూసి ..

''ఇదివరలో చాలామందికి పెళ్ళి కాలేదనే చెబుతూ వచ్చాను. అదేమిటయ్యా ఇంకా పెళ్ళి చేసుకోలేదూ! బెండకాయ ముదిరి, బ్రహ్మచారి ముదిరినా ఎందుకూ పనిచెయ్యవ్. ఇంతకీ ఎవర్నైనా ప్రేమించావా? కొంపదీసి భగ్న ప్రేమికుడివా, లేకపోతే కథల్లోలా ఏమైనా త్యాగం చేసావా... ఇలా ఒక్కొక్కరూ ఒక్కో ఉపన్యాసం చెప్తూ నన్ను విసుగెత్తించారు. బహుశా మీరూ అలానే ఊహించి వుంటారు..'' తప్పు చేసిన దొంగలా ముఖం దించుకున్నది వసంత.

''ఎందుకూ, ఏమిటి అంటే నాకేం అద్భుతమైన కారణం లేదు కానీ పెళ్ళి చేసుకోవాలని నాకనిపించలేదు ఆఫ్‌కోర్స్, నాకు ముప్ఫైఐదేళ్ళు. నేనెవర్నీ ప్రేమించలేదు. ఎవరిచేత ప్రేమించబడనూ లేదు. నాకేమీ ఆర్థిక ఇబ్బందులూ లేవు. జీవితానికి పెళ్ళే ముఖ్యం కాదన్నది నా అభిప్రాయం. ఇంతకీ

చివరిగా చెప్పేదేమిటంటే మీరు కూడా అలాంటి ఉపన్యాసం ఏదైనా ఇచ్చేస్తారేమో నని నేను బ్రహ్మచారిఫూల్ నని చెప్పలేదు."

"అయాం..."

"నో నో మీరు సారీ చెప్పొద్దు. చెప్పడం నా అభిమతం కాదు కూడా. పదండి మీ టైము చాలా తీసుకున్నాను." అంటూ లేచాడు భానుమూర్తి.

ఇద్దరూ వివరి దారిన వాళ్ళు వెళ్ళిపోయారు

ఆ సంఘటన జరిగిన తర్వాత సాయంత్రం ఆఫీసు వదలిపెట్టాక ఆఫీసు విషయాలు మాట్లాడుకుంటూ మళ్ళీ అదే హోటల్ దాకా వచ్చింది వసంత భానుమూర్తితో. అతని కోర్కె మీద హోటల్లో కాఫీ తీసుకున్నాక అదే పార్కుకి అతను దారితీస్తే కాదనలేక కూడా వెళ్ళిందామె

పార్కుల గురించి మాట్లాడుతూ కవిత్వం మీదకి, అలా కృష్ణశాస్త్రి గేయాల మీదకీ చర్చ సాగింది వాళ్ళిద్దరి మధ్య. మామ్, క్రిస్టి, చెహోవ్ రచనల్ని. వాళ్ల కథా సంవిధానం గురించి అతను ఉత్సాహంగా చెప్పాడు. ఆమె కుతూహలంగా విన్నది. మధ్యలో రాజకీయాలు, ఆఫీసు గొడవలు, స్వంత విషయాలు అలా కలగూరగంపలా వాళ్ళ మాటలు సాగాయి.

"అప్పుడప్పుడు మిత్రులు అంటూంటారు, లక్షచెప్పు మీరు చెప్పు జీవితం పంచుకునేందుకు ఓ తోడు లేకపోతే ఇవన్నీ నిష్ప్రయోజనమేనోయ్! అని. ఏమో నాకు మాత్రం అలా అనిపించదు." అన్నాడు భానుమూర్తి.

"మీకనిపించకపోవచ్చు. కానీ పెళ్లి లేకుండా ఒంటరిగా మోడులా వుండిపోతే, ఆ మనిషి తన జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు ఇంత జీవితం వేస్ట్ అయిందని బాధ పడకుండా వుండలేడు. అప్పుడు ఆ బాధ నరకం కంటె ఎక్కువగా వుంటుందనుకుంటాను నేను. తన సుఖాన్ని పంచుకునే మనిషి కావాలి. తన బాధని పంచుకునే ఒక తోడు కావాలి. తన ఆనందాన్ని...ఇలా తనలో ప్రతి భావాన్నీ పంచుకునే తోడు కావాలి. ఆ తోడు లేనప్పుడు సంపాదనా, ఇల్లు, బంధబంధాలు ఇవన్నీ ఎందుకు?" అన్నది వసంత.

అతను మాట్లాడలేదు. నిశ్శబ్దంగా వుండిపోయాడు. కొద్ది క్షణాలయిన తర్వాత ఇద్దరూ లేచారు.

ఇంటికొచ్చాక వసంత చాలా సేపు ఆలోచించింది ఎప్పుడూ లేనిది మితభాషిగా, జడ పదార్థంలా వుండే తను అంత ఆవేశంగా, అంత మాటిగా భానుమూర్తితో అలా మాట్లాడ గల్గిందాని ఫర్వాలేదు — తనూ మాట్లాడ గల్గుతూన్నది చర్చించ గల్గుతూన్నది...

మరి అమ్మ తనని అలా అంటుందేందుకని తను మైల్డ్‌గా కూర్చుంటూన్నానని అమ్మ భయం. ఇరుగు పొరుగు ఆడవాళ్ళతో పరిచయాలు పెంచుకోమంటుంది అమ్మ. కూర తాలింపు గురించి, వడియాలగురించి, లేకపోతే సినిమా కబుర్లు తప్ప వాళ్లేం మాట్లాడుతారు గనుక. అలాంటి విషయాలు తనకి నచ్చవ్. శరత్ సాహిత్యం మీదనో, వర్డ్స్‌వర్త్ పొయిట్రీ గురించో మాట్లాడితే ఫర్వాలేదు. కానీ పోసికోలు కబుర్లంటె తనకి తలనొప్పి... ఆలోచిస్తున్నది వసంత

అప్పటికి చంద్రుడు కొబ్బరాకులు దాటి బాగా పైకి వచ్చాడు. వెన్నెల ఇంకా తెల్లగా, చల్లగా వుంది. "మిస్ వసంతా" అన్న పిలుపుకి అరమోడ్పు కన్నులతో ఆకుల్నీ, ఆపైన చంద్రుణ్ణీ చూస్తున్న వసంత ఉలికిపడింది. ఎదురుగా భానుమూర్తి.

ఆమె కంగారు పడింది క్షణం పాటు. తను అలా రావడం, పైగా రాత్రివేళ. ఆమెకి ఏదోగా అనిపించింది. గబుక్కున లేచి, కుర్చీ చూపించి కూర్చోమని చెప్పింది. తర్వాత తనూ కుర్చీ తెచ్చుకుని కూర్చున్నది.

"వెన్నెలనీ, చల్లదనాన్నీ ఆస్వాదిస్తున్నారా?" అన్నాడు భానుమూర్తి. ఆమె నవ్వింది, పలువరుస కనిపించీ కనిపించనట్లు.

"ఈ టైంలో వచ్చి. మిమ్మల్ని కాస్త గాబరా పెట్టినట్లున్నాను" అన్నాడతను.

"అబ్బే..." అంతకు మించి ఏమీ అనలేదామె.

"మీతో ఒక విషయం మాట్లాడదామని వచ్చాను... ఏ పుపోద్ఘాతం లేకుండా చెప్పేస్తున్నాను. మీకు అభ్యంతరం లేకపోతే... మిమ్మల్ని పెళ్లి చేసుకుందామనుకుంటున్నాను..."

ఆ మాటకి వెనుక నుంచి ఎవరో ఒక్కసారిగా జడిపించినట్లు గగుర్పడిందామె.

"అఫ్‌కోర్స్ మీకీ విషయం చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. కంగారు పుట్టిస్తుంది. నేను మాత్రం చాలా తాపీగా ఆలోచించుకున్నాను. మీరూ ఆలోచించుకుని ఏ నిర్ణయం నాకు తెలియజెయ్యండి" అన్నాడు శాంతంగా.

డిగ్నిఫైడ్‌గా వుండే భానుమూర్తి.

తనలో వున్న సాహిత్యాభిరుచి గల్గిన మనిషి

సింపిల్‌నెస్సూ తనలాగే మితభాషి.

అందమైన చిరునవ్వు. సిగరెట్ కూడా కాల్చడు. చౌకబారు వేషాలు వెయ్యడు...

వసంత మనస్సులో చలనం కల్గింది. ఆలోచనా తరంగాలు గిరగిర్రా డుతున్నాయి.

## సోవియట్ మహిళల అద్భుత విజయాలు

1980 లో రష్యన్ ఫెడరేషన్ స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికలలో పురుషుల కంటే స్త్రీలు అధికంగా ఎన్నికయ్యారు. సోవియట్ ఎన్నికల చరిత్రలో ఇలా జరగడం యిదే తొలి పర్యాయం.

రష్యన్ ఫెడరేషన్ పదిహేను సోవియట్ రిపబ్లిక్కులలో ఒక్కటి మాత్రమే గవచ్చు. కానీ ఈ వార్తకు గొప్ప ప్రాముఖ్యత వుంది మొదటి అంశమేమంటే, అది సోవియట్ జనాభాలో సగభాగానికి పైగా నివశిస్తూ వున్న అతి పెద్ద రిపబ్లిక్. రెండవ విషయం, ఇతర రిపబ్లిక్‌లు గూడా యీ విజయానికి ఎంతో దూరం లేకపోవడం. ఇతర రిపబ్లిక్కుల స్థానికసంస్థల ప్రతినిధులలో సైతం దాదాపు సగభాగం వంది మహిళలు ఎన్నికయ్యారు.

"శ్రామిక మహిళలు సోషలిస్టు పరిశ్రమల పాలనలోనూ, రాజ్యపరిపాలనలోనూ అదికాదిక పాత్ర వహించాలి. పరిపాలనలో పాత్ర వహించడం ద్వారా మహిళలు త్వరిత గతిని నేర్చుకుంటారు పురుషులను అందుకుంటారు" అని 1920 లో లెనిన్ రాశారు.

## హార్సిలీ హిల్సు పాఠశాల

హార్సిలీ హిల్స (పోస్టు) - చిత్తూరుజిల్లా [ఎ పి.]

1980—81 విద్యా సంవత్సరమునకు 1 నుండి VI తరగతులకు బాలబాలికలకు ఇంగ్లీషు మీడియం రెసిడెన్‌షియల్ స్కూలులో అడ్మిషన్లు కోరబడుచున్నవి. ఈ పాఠశాల కౌన్సిల్ ఫర్ ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ ఎగ్జామినేషన్, న్యూఢిల్లీకి అనుబంధము చేయబడినది.

వివరములకు దయచేసి వ్రాయండి :

**మిష్టర్ జస్టుటిన్ అన్థోని,** ఎం. యస్‌సి. బి. ఇడి.

ప్రిన్సిపాల్



## రాయలసీమ B. Ed., కాలేజి

(అన్నామలై యూనివర్సిటి B. Ed కరెస్పాండెన్సుకోర్సు కోచింగ్ ఇన్‌స్టిట్యూట్)

14/27 A కమలానగర్, అనంతపూర 515001

కోర్సు: 1 సం, వయస్సు: పరిమితి లేదు. సెమినార్సు: 5 రోజులు, వివరములకు: రూ. 3/— M. O., చేసికాని, డైరెక్టుగా వచ్చి తెలుసుకొనవచ్చును.

PRINCIPAL

**RAYALASEEMA B Ed., COLLEGE,**

14/27 A Kamalanagar . ANANTAPUR



స్థాపితం: 1910

ఊరగాయలకు అమూల్యమైన నూనెలు

అగ్ మార్కు కాబడిన

## A. S. బ్రాండ్ పప్పునూనె
## మేనక బ్రాండ్ నువ్వుల నూనె

ఊరగాయలను మెత్తబడనీయవు—బూజు పట్టనియవు, చాలాకాలము నిల్వయుంచును. అమితమగు రుచిని కలుగజేయును. 16, 4, 2 కేజీ డబ్బాలలో పేకింగు చేయబడుచున్నవి. ఇండియన్ గవర్నమెంట్ వారి అగ్‌మార్కు సీలును గమనించుకొనుడు

డిపోలు ★ డా. వుళక్కి స్ట్రీటు తెనాలి ఫోన్ 150

★ 1-3-166 రాజా మొదలియార్ స్ట్రీట్, కలాసిగుడ, సికిందరాబాద్. ఫోన్ : 76160.

బళ్ళారి, గుంతకల్, విజయవాడ, ఒంగోలు, మద్రాసు, నంద్యాల, బరంపురం, కలకత్తా, జెంషెడ్‌పూర్, నాగపూర్‌లలో మా ఏజంట్లు గలరు.

Manufactures

**అంబటి సుబ్బన్న అండ్ కో., సామర్లకోట.**

ఇండియాలోకెల్ల పెద్ద అగ్‌మార్క్ జింజిలీ ఆయిల్ పేకర్స


## పాడవే తీయగ

పాడవే తీయగ
పాడవే హాయిగ
ఓ కోయిలా
తెలిమబ్బు తేరుపై
అల్లదిగో జాబిల్లి
కోనేటి అలలపై
ఇల్లదిగో కలువమ్మ
ప్రకృతిని తిలకించి
మధుర గీతమ్మొకటి
పాడవే హాయిగ
పాడవే తీయగ
గాయకులు వినినంత
గళము సవరిస్తారు
కవిరాజు లవినంత
కలము చేపడతారు
నీ మధుర గానమ్ము
గాలిలో పయనించి
ఏటి తరగల తోటి
ఊసులాడుటకు
పాడవే హాయిగ
పాడవే తీయగా

- యర్రా కళ్యాణీ సూర్యారావ్

## వెన్నెల

"మీరింకా నిశ్చయానికి తేలలేదనుకుంటాను. స్థిమితంగా ఆలోచించి చెప్పండి. మీ నుంచి నాకు అనుకూలమైన నిర్ణయం వస్తుందనుకుంటాను. ముందు మనం ఒకళ్ళకొకళ్ళం నచ్చుకుంటే ఆ తర్వాత పెద్దలు పద్ధతుల లైన్లో కొస్తారు." అంటూ లేచాడు భానుమూర్తి. ఆమె కూడా లేచి నిల్చున్నది. 'వస్తాను' అని చిరునవ్వుతో చెప్పి మెట్లు దిగాడు. పిట్టగోడ దాకా వెళ్ళి వెళుతున్న అతన్ని చూస్తున్న వసంత అతన్ని వెనక్కి పిలిచి వెంటనే తన నిర్ణయం చెప్పెయ్యాలనుకున్నది. కానీ అంత తొందర్లోనే చెప్పేస్తే ఎలా; మర్నాడు మళ్ళీ అతను అడగాలి సిగ్గుపడుతూ తను చెప్పాలి అనుకుంటూ ఇందాకట్నుంచీ తామిద్దర్నీ అయోమయంగా చూస్తున్న తల్లి దగ్గరకొచ్చి ఆవిడ గుండెల్లో గువ్వలా ఆనందంగా ఒదిగిపోయిందామె.